# పోలింగ్ కేంద్రాలకు బారులు తీరిన ఓటర్లు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఓటు వేసేందుకు ఉదయం నుంచే ప్రజలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. జిల్లాలో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరిగింది. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలింగ్ ముగింపు సమయానికి పోలింగ్ కేంద్రం లోపల క్యూలైన్లో ఉన్నవారందరికీ కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. జిల్లాలో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలలో మొత్తం 4,56,309 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 2,27,310 మంది, మహిళలు 2,28,971 మంది, ఇతరులు 28 మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా



676 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ లోకసభ ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 3 గంటల వరకు ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 65.50 శాతంతో 1,48,821 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా, సిర్పూర్ నియోజకవర్గంలో 61.16 శాతంతో 1,40,119 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా జిల్లాలో 63.33 శాతం ఓటింగ్ నమోదైంది.

# గెలుపోటములన్నీ ఇవిఎంలలో నిక్షిప్తం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. వివిధ పార్టీల అభ్యర్థుల గెలుపోటములన్నీ ఈవీఎంలోనే నిక్షిప్తమయ్యాయి. గెలుపు ఎవరిదో? ఓటమి ఎవరిదో? అనే బేరీజులతో జోరుగా చర్చ నడుస్తోంది. ఎన్నికల ప్రక్రియపై ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతితో పాటు పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి మానిటరింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ కొంత మందకొడిగా సాగింది. ఆ తర్వాత గంట గంటకూ పెరుగుతూ వచ్చింది. కాగా తాజాగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రం 5 గంటలకు జరిగిన 5 రౌండ్ల పోలింగ్‌లో అప్పటి వరకు అందిన సమాచారం మేరకు 67.67శాతంగా నమోదయ్యిం ది.కరీంనగర్ నియో జకవర్గంలో 367353 మంది ఓటర్లుండగా 55.82శాతం ఓటింగ్ నమోదయ్యిం ది. చొప్పదండిలో



233546మందిఓటర్లుండగా 70.13 శాతం ఓటింగ్ నమోదయ్యింది. వేములవాడలో 226188 మంది ఓటర్లుండగా 71.26 ఓటిం గ్ శాతం నమోదయ్యింది. రాజన్న సిరిసిల్లలో 246547మంది ఓటర్లుండగా69.58శాతం ఓటిం గ్ నమోదయ్యింది. మానకొండూర్‌లో 225386 మంది ఓటర్లుండగా 71.11 శాతం ఓటింగ్ నమోదయ్యింది. హుజురాబాద్‌లో 250429 మంది ఓటర్లుండగా 68.67 శాతం ఓటింగ్ నమోదయ్యింది. హుస్నాబాద్‌లో 247701 మంది ఓటర్లుండగా 73.63శాతంఓటింగ్ నమోదయ్యింది. ఇంకా తుది నివేదిక అందేసరికి మరింత ఓటింగ్ శాతం పెరిగే అవకాశముంది. అయితే గతం 2019లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో 69.52 శాతం ఓటింగ్ నమోదయ్యింది. ప్రస్తుత 2024 ఎంపి ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా యంత్రాంగం అనుకున్న 75 శాతం ఓటింగ్ లక్ష్యానికి దాదాపు చేరుకునే అవకాశముంది. అయితే హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 73శాతం పైగా ఓటింగ్ నమోదవడం విశేషం.

# ప్రశాంతం ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/ముత్తారం** : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ముత్తారం మండల పరిధిలోని గ్రామాల్లో మొత్తం 22,889 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 11,194, స్త్రీలు 11,694 మంది, ట్రాన్స్ జెండర్ ఒక ఓటర్లు ఉన్నారు. వీరి కోసం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో మొత్తం 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా, ఓటర్లు తమ కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బందులకు గురి కాకుండా ఎన్నికల అధికారులు అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును కల్పించారు. కాగా, పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ సందర్శించి, తనిఖీ చేశారు. కాగా ఓటు హక్కును జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం దంపతులు కేశనపల్లి గ్రామంలో, అడవి శ్రీరాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఆయన సతీమణి ఎంపిటిసి దొడ్డ గీతారాణి, ఓడేడులో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సారి నూతనంగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొని మొదటి సారిగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే మొట్టమొదటిసారిగా పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అటవీ గ్రామమైన శాత్రాజ్ పల్లి లో నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

# కేంద్ర బలగాలతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

## జిల్లా ఎస్‌పి డా జి జానకి షర్మిల

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** లోకసభ ఎన్నికల సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో, ముధోల్ లోని టి.ఎస్.డబ్యూ.ఆర్.జె.సిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి సెక్టార్ అధికారులు, పోలీసు రూట్ మొబైల్ అధికారులు,ఆర్మడ్ అధికారులతో పోలింగ్ అధికారులను,పోలింగ్ పరికరాలను పోలింగ్ లొకేషన్ లకు పటిష్టమైన భద్రతతో తీసుకువెళ్ల డం జరిగింది.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను,పోలింగ్ కేంద్ర లను జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి పోలింగ్ బందోబస్త్,భద్రత పై ఆదేశాలు,పలు సుచనలు చేయడం జరిగింది.అ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్త(3) నియోజకవర్గాలు నిర్మల్,ముధోల్ ,ఖానాపూర్ నియోజకవర్గం లోని మండలాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో సాధారణ, సమస్యత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలుగా విభజించామని దానికి అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టారు.

నిర్మల జిల్లాలో ఎన్నికలలో ఎటువంటి అటంకం కలగకుండా ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తు పోలింగ్ కేంద్రాల చుట్టూ మూడంచల భద్రత వ్యవస్థ పొందుపరిచామని,దీనిలో భాగంగా జిల్లా స్పెషల్ పార్టీ,సెంట్రల్ అర్మడ్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లచే గస్తీ నిర్వహిస్తున్నామని తెలియచేసారు.మారుమూల గ్రామాలకు ఈవీఎంల తరలింపులో భాగంగా ఎంటువంటి ఆటంకు రాకుండా ఆకస్మిక వాహనాల తనిఖీ,బైక్ పెట్రోలింగ్ నిర్వహించటం జరిగింది.ఇందులో భాగంగా ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్,టీములుగా విభజించామని వీటిలో భాగంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంతో పాటు అనుకోని సంఘటన సంభవిస్తే దాన్ని ప్రతిఘటించేలా క్విక్ రియాక్షన్ టీంను ఏర్పాటు చేశామని ఇప్పటికే ప్రతి ఒక్క టీం తమ తమ స్థానాలలో విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు.

ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై పోలింగ్ అధికారులతో మాట్లాడారు.ఏవరికి ఇబ్బందులు లేకుండా వరుస క్రమంలో వెళ్లి ఓటును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు.క్రమపద్ధతిలో పోలింగ్ బూత్ లోనికి ఓటర్లను అనుమతించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉండకుండా బయటకు పంపించాలన్నారు.అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్‌కు వచ్చేవారి వాహనాలు పార్కింగ్ చేసుకునేలా,పోలింగ్ స్టేషన్లకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్నిచర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాటలకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.

**ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు,సిబ్బంది పనితీరు అభినందనీయం..**

సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకముగా నిలిచిన పోలీస్ అధికారులు,సిబ్బంది పనితీరు అభినందనీయమని జిల్లా ఎస్పీ తెలిపారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో శ్రమించిన పోలీస్ అధికారులు,సిబ్బందికి ప్రశంసించారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎలాంటి సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

ఈ ఎన్నికల్లో పోలీసులు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయముగా పనిచేయడం ద్వారా ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అయిందని తెలిపారు.



## రెబ్బెన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి

**ప్రజాపక్షం/రెబ్బెన/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలో గల మహిళ నిర్వాహణ పోలింగ్ కేంద్రం, గోలేట్ సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ సందర్శించారు. ఓటు వేసే ప్రజలందరూ క్యూ లైన్ పాటించాలని తెలియజేశారు. ఏదైనా అవాంఛనీయ పరిస్థితులు తలెత్తితే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని పోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సూచించారు.

## క్యూలైన్‌లో ఉన్న ఓటర్లను అనుమతించని సిబ్బంది

**ప్రజాపక్షం/ మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 131, 132 పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ సమయం ముగింపు లోగా క్యూ లైన్లలో ఉన్న ఓటర్ల ఓట్లను అధికారులు అనుమతించలేదు. పోలింగ్ సమయం ముగింపు లోపు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పి జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాలను, సూచనలు ఏమాత్రం లెక్క చేయకుండా ఓటర్లను వెనక్కి పంపించారు. దీంతో గంటల సమయం క్యూ లైన్లో ఉన్న ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నియమావళిని అనుసరించి క్యూ లైన్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించకుండ విస్మరించడం సరికాదని, అధికారులు పూర్తిగా నియమావళిని తుంగలో తొక్కి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## పోలింగ్ సిబ్బందికి ఐదు రోజుల పని దినాలుగా భావించాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ముధోల్ ఆర్డిఓ,ఎన్నికల అధికారికి లోక్ సభ ఎన్నికల విధులు నిర్వహించిన పోలింగ్ సిబ్బందికి 2 రోజుల ట్రైనింగ్,3 రోజుల పని దినంగా మొత్తం ఐదు రోజుల పని దినాలుగా భావించి,పోలింగ్ సిబ్బందిని గౌరవభృతి తో పాటు సర్టిఫికెట్ ఇవ్వాలని పి.ఆర్.టి.యు తెలంగాణ నిర్మల్ జిల్లా అధ్యక్షుటు యాటకారి సాయన్న ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో,ఎన్నికల అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.వారు స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిశీలించుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్,డి.రాములు,అడెపు నాగభూషణం,జడ్ల రాజేశ్వర్,సుబ్రహ్మణ్యం, గిరీష్,శ్రీధర్ బాబు,శివ ప్రసాద్,ఎస్.కె.అజీజ్,ఇస్తియాక్, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి) పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అబ్జర్వర్ వివేకానంద్ రాజేంద్ర జాదావర్

**ప్రజాపక్షం /సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న సందర్భంగా సోమవారం రోజున ఆసిఫాబాద్ జిల్లా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ వివేకానంద్ రాజేంద్ర జధావర్ సిర్పూర్ టి మండల కేంద్రంలోని సిర్పూర్ టి 121, 125 గల పోలింగ్ బూత్ లను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూడాలాని అధికారులకు, పోలీస్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సిఐ సాధిక్ పాషా, ఎస్ఐ ధీకొండ రమేష్ తదితరులు ఉన్నారు.



## ఓటు వేసిన శతాధిక వృద్ధుడు

**ప్రజాపక్షం/ చెన్నూర్ /మంచిర్యాల :** చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 190 పోలింగ్ బూత్ లో వంద సంవత్సరాల వయస్సు పైబడిన రేవెళ్లి పోచం అనే వృద్ధుడు సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన ఇప్పటివరకు ఆరోగ్యంగా ఉండి కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి ఇప్పటివరకు క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకున్నానని తెలిపారు.



## ప్రశాంతంగా పోలింగ్

**ప్రజా పక్షం /ఇచ్చోడ :** ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి జరిగిన లోక్‌సభ పోలింగ్ సోమవారం ఇచ్చోడ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. కొన్ని గ్రామాల్లో ఉదయం పోలింగ్ మందకోడిగా ప్రారంభమయింది. మధ్యాహ్నం పోలింగ్ పుంజుకుంది. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న యువతీ, యువకులు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాల్లో ఉదయం నుంచే ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను విధించారు.

## ముగిసిన లోక్‌సభ ఎన్నికలు

**ప్రజాపక్షం/బెజ్జూర్ :**సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికలు బెజ్జూర్ మండలంలోని పలు గ్రామాలలో ప్రశాంతంగా ముగిసాయి. పలుచోట్ల పోలింగ్ కాస్త ఆలస్యంగా ప్రారంభం అయినా కూడా ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గ్రామాలలో పోలింగ్ శాతం ఎక్కువగా నమోదు కాగా మండల కేంద్రంలో బిఎల్ఒల నిర్లక్ష్యంతో కొంతమంది ఓటర్లు తమకి పోల్ చీటీలు రాలేవని వెనుదిరిగారు.

## ప్రశాంతంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** లోక్ సభ ఎన్నికలలో భాగంగా 001 ఆదిలాబాద్ (ఎస్.టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 001 సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో సోమవారం జరిగిన పోలింగ్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి అన్నారు. సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాలను కాగజ్ నగర్ తహసిల్దార్‌తో



కలిసి సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సకల సౌకర్యాలతో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడం జరిగిందని, సోమవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ కార్యక్రమంలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు గర్భిణీలు, వయోవృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక వరుస ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## పోలింగ్ సరళి పరిశీలించిన జిల్లా ఎస్‌పి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని పోలింగ్ సరళిని జిల్లా ఎప్పీ జానకి షర్మిల పర్యవేక్షించారు. ఈ మేరకు సమస్యఆత్మక పోలింగ్ సెంటర్‌లలో ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని,స్థానిక పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం జరిగిన పోలింగ్ సరళిని ఆమె, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మండలంలోని గోసంపల్లి, అడవి సారంగాపూర్, రాజురా వంటి లో తట్టు ప్రాంత కేంద్రాలను ఆమె పరిశీంచారు. ఉదయం వాతావరణం కొంచెం చల్లబడడంతో ఓటర్లు పోలింగ్



కేంద్రాలకు ఉదయమే తరలివచ్చారు. క్రమంగా ఎండ వేడిమి పెరగడంతో, కేంద్రాల వద్ద ఓటర్ల తాకిడి మందగించింది.పోలింగ్ కేంద్రాల వద్ద మున్సిపల్ సిబ్బంది వృద్ధులకు, వికలాంగులకు, వీల్ చైర్ తదితర సేవలు అందించారు. పోలింగ్ చిట్టీలు అందించే సిబ్బందికి అరకొర వసతులతో ఇబ్బంది పడ్డారు. మొత్తంమీద పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

**సోన్‌లో :**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలోని సోన్, న్యూవెల్మల్ గ్రామాల్లో గల పోలిం గ్ కేంద్రాలను సోమవారం ఎస్పీ జానకి షర్మిల సందర్శించారు . ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ సంతోషం రవీందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకుంటున్న మాజీ ఎంఎల్ఎ సుమన్

**ప్రజాపక్షం /రామకృష్ణాపూర్ :** లోక్ సభ ఎన్నికలలో భాగంగా క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలో 44 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. క్యాతనపల్లి ప్రాథమిక పాఠశాలలో చెన్నూరు మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్ కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని ఎస్ఆర్‌కె పాఠశాలలో కరీంనగర్ సివిల్ జడ్జి దామర్ల ప్రీతి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి ప్రీతి, మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్ లు మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. పట్టణంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగే విధంగా పట్టణ పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. అక్కడక్కడ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించిన ప్రజలు ప్రశాంతంగా క్యూ లైన్లలో నిలబడి



తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 4:00 గంటల వరకు సుమారు 60 శాతం ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# వినూత్న రీతిలో ఓటు హక్కుపై చిన్నారుల ప్రచారం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రోజురోజుకు ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును మనం వినియోగించుకోవడం లేదని ఇలాంటి అప్పుడు ప్రజాస్వామ్య దేశం మరుగున పడే పరిస్థితి నెలకొందని, దేశాన్ని ప్రజాస్వామ్యం దేశంగా మరింత ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరు మనకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని చిన్నారులు నిర్మల్ మార్కెట్లో విన్నుత రీతిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటు హక్కు మన బాధ్యత అంటూ ప్రజాస్వాయ్యంలో మనకు నచ్చిన వారికి ఓటు వేసుకోవాలని వారికి సూచనలు చేస్తూ చిన్నారులు ఆకట్టుకున్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే శాసనసభ, లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ ప్రజాస్వామ్య బద్ధమైన ఆయుధమైన ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా మంది వెనుక ముందు ఆలోచిస్తూనే ఉన్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్లు సంబంధిత శాఖలు ప్రతి ఎన్నికల సమయంలో తమదైన రీతిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని




ప్రచారాస్త్రాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. అయినా ప్రజలను ఆ స్థాయి మార్పు కనిపించకపోవడం బాధిస్తుంది. ప్రతి ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని గమనించినట్లయితే గ్రామీణ ప్రాతాల కంటే పట్టణ ప్రాంతాలలో అత్యంత స్వల్పంగా కనిపిస్తుంది. అయితే ఈ దానిని దృష్టిలో పెట్టుకున్ని నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన పలువురు చిన్నారులు ఆదివారం తమదైన రీతిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని వినూత్నంగా ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. వంద శాతం పోలింగ్ నమోదు చేయడమే లక్ష్యంగా మండు టెండలలో సహితం పట్టణంలోని ప్రధాన అంతర్గత వీధులలో,సముదాయాలలో తిరుగుతూ ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఉన్న విలువను ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఓటరుకు కలిగే లాభాలు ప్రయోజనాలను వివరించారు.పట్టణంలోని బాలజీ వాడకు చెందిన ఆరవ తరగతి విద్యార్థిని పుసాల హన్సిని, ఐదవ తరగతి విద్యార్థిని శ్రీనిధిలు అదే మాదిరి శాన్విక, సెయింట్ థామస్, భాష్యం వాసవి పాఠశాలలో యూకేజీ చదువుతున్న శాన్విక, శాంతినికేతన్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న త్రీలోచన్ లు గ్రూపులుగా ఏర్పడి ఓటు వజ్రాయుధమని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించడంతో పాటు ప్ల కార్డులను ప్రదర్శించారు.వంద శాతం పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా చేయడంతో పాటు రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లాకు ప్రథమ స్థానం వచ్చేలా ఈ ప్రణాళిక రూపొందించుకున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## కట్ట లింగంపేటలో మొరాయించిన ఇవిఎంలు

### గంటకు పైగా ఆగిన పోలింగ్



**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండలంలోని కట్ట లింగంపేట గ్రామంలో 101వ పోలింగ్ స్టేషన్లో ఈవీఎంలు మొరాయించడంతో దాదాపు గంటన్నర పోలింగ్ ఆగిపోయింది. దీనితో ఓటు వేయడానికి వచ్చిన వారు వెనుతిరిగి వెళ్ళిపోయారు. కొంతమంది వృద్ధులు ఈవీఎంలు బాగు చేయించేంతవరకు అక్కడే కూర్చున్నారు. పోలింగ్ స్టేషన్ అధికారి శంకర్ మాట్లాడుతూ ఈవీఎం మిషన్ లోని కంట్రోల్ యూనిట్ పాడవడంతో ఇబ్బంది ఏర్పడి గంటకు పైగా పోలింగ్ ఆగిపోయిందని తెలిపారు. గ్రామంలో మొత్తం 718 ఓట్లు ఉండగా మిషన్ పాడవడానికి ముందు 245 పోలయ్యాయని అన్నారు. కంట్రోల్ యూనిట్ పాడైన విషయం పై అధికారులకు సమాచారం అందించగా టెక్నీషియన్లు వచ్చి సరి చేశారని తెలిపారు. అనంతరం పోలింగ్ సజావుగా సాగింది.

## ఎల్లారెడ్డిపేటలో 74 శాతం నమోదు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** రాజన్నసిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో74 శాతం అయ్యిందని ఎన్నికల అధికారులు తెలిపారు.సోమవారం ఉదయం ఏడుగంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు పోలీంగ్ సరళి సజావుగా కొనసాగింది.ఎల్లారెడ్డిపేటలోని పలు ప్రజాప్రతినిధులు,అధికారులు.ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.హరిదాస్‌నగర్‌లో గ్రామస్థులకు పోలీసులకు కాస్త వాగ్వాదం జరిగింది.144 సెక్షన్ ఉండటంతో అందరు సద్దుమణుగారు.పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువకులు మొదటిసారిగా ఓటుహక్కును ఉపయోగించుకున్నారు.వృద్ధులకు వీల్ చైర్‌లను ఏర్పాటు చేశారు.పోలీసు బలగాలతో భారి బందోబస్తు నిర్వహించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా పోలీంగ్ సరళిని సమాయత్తం చేశారు.మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు నిఘాను పక్కా చేశారు.ఎట్టకేలకు ఎన్నికలు ముగిసేసరికి మండలంలో డెబ్బై నాలుగు శాతం నమోదు కావటం పట్ల అధికారులు సంతృప్తి చెందారు.పోలీంగ్ బూత్‌లను ఉన్నతాధికారులు పరిశీలించి వెళ్లారు.

## కంట్రోల్ రూమ్ ప్రక్రియ పరిశీలన

### పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావీష్ గుప్తా



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** లోక్ సభ పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా సందర్శించి వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ ప్రక్రియను పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ పర్యవేక్షణలో భాగంగా పెద్దపల్లి జిల్లా పరిధిలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131 పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ద్వారా కంట్రోల్ రూమ్ లో మానిటరింగ్ చేస్తున్నామని కంట్రోల్ రూం నోడల్ అధికారి పరిశీలకులకు వివరించారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని అధికారులు సాధారణ పరిశీలకులకు వివరించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను తెలియజేస్తున్నామని అధికారులు తెలిపారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరాంతర్యా కంట్రోల్ రూమ్ ను సందర్శించి సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇన్చార్జ్ నరహరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొరాయించిన ఇవిఎంలు.. ఆలస్యంగా ప్రారంభం

**ప్రజాపక్షం/మంథని:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. మంథని మండలంలోని ఆరెంద, ఓదాల, పట్టణంలోని బోయిన్‌పేటలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి.ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంబిచేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయగా ఒక్కసారిగా ఈవీఎంలు పనిచేయలేదు. దీంతో ఆయా కేంద్రాల్లోని అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆరెంద, ఓదాలు, బోయిన్‌పేటలలో సుమారు గంట వరకు పోలింగ్ మొదలు కాలేదు. కొద్దిసేపటి తర్వాత ఈవీఎంలు మార్చడంతో యధావిధిగా పోలింగ్ కొనసాగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మందకోడిగా సాగింది. ఉదయం ఏడు గంటలకే ప్రారంభం కావాల్సి ఉండగా



ఓటర్లు ఆసక్తి చూపలేదు. ఏ పోలింగ్ కేంద్రంలోనూ ఓటర్లు బారులు తీరి ఉన్నట్లు కన్పించలేదు. ఎండ తీవ్రత తక్కువగా ఉన్నప్పటికి ఓటర్లు కేంద్రాలకు నెమ్మదిగా చేరుకున్నారు. మంథని నియోజకవర్గంలో ఉదయం తొమ్మిది గంటల వరకు కేవలం 10.17శాతం, 11గంటల వరకు 27.41శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 48.21శాతం, 3గంటల వరకు 56.2శాతం మాత్రమే నమోదు కాగా పోలింగ్ ముగిసే సమయానికి 61.55శాతం నమోదు అయినట్లు అధికారులు ప్రకటించారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలీంగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండే ఓటర్లు పోలీంగ్ కేంద్రాలకు చేరుకుని క్యూలో నిలబడ్డారు. యువతీ, యువకులు, వృద్దులు ఓటు వేసేందుకు పోలీంగ్ కేంద్రాలకు ఉత్సాహంగా తరలివచ్చారు. 18ఏళ్లు నిండి ఇటీవల ఓటు హక్కును పొందిన యువతీ యువకులు మొదటిసారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో వయోవృద్దులు, దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్నా కూడా వీల్ చైర్‌లో వచ్చి తమ ఓటు హక్కును వినియోగం చేసుకున్నారు. ఎండ తీవ్రత ఎంతగానో ఉన్న అన్నింటిని ఓర్చుకుని తమ కర్తవ్యాన్ని పూర్తి చేసి నేటి యువతరానికి, ప్రజలందరికి ఆదర్శంగా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. యువతరం ఇది గమనించి భావితరాలకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో చెబుతున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం సాయంత్రం 6గంటల సమయం వరకు ఓటు హక్కు వినియోగించుకునే వారిని పోలీంగ్ కేంద్రాల లోపలికి పంపించి పోలీంగ్ కేంద్రాల గేటులను మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో మూసివేయడం జరిగింది.ఆ తరువాత వచ్చిన ఓటర్లు సమయకాలం పూర్తి కావడంతో వెనుతిరిగారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీస్ శాఖ ఊపిరి పీల్చుకున్నారు. పోలీంగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎన్నికల సిబ్బంది అన్ని వసతులు కల్పించడంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది.

## అమెరికా నుంచి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థిని

**ప్రజాపక్షం/రామగిరి :** ఓటు హక్కుఅమూల్యమైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆ విద్యార్థిని అమెరికా నుంచి తెలంగాణకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నది. వివరాల్లోకి వెళితే రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన చిందంసమ్మయ్య చిన్న కూతురు చిందం కావ్య అమెరికాలోని పెన్సిల్వేనియా సిటీ గణన్ యూనివర్సిటీ లో చదువుతున్న విద్యార్థిని కావ్య తెలంగాణలో సోమవారం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటు కోసం తమ సొంత ఊరు పన్నూరు గ్రామానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నది. ఓటు యొక్క ప్రాముఖ్యత ఎంత గొప్పదో విదేశాల నుండి వచ్చి ఓటు హక్కు వినియోగించడం పట్ల విద్యార్థిని కావ్యను పలువురు అభినందించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపిటిసి దంపతులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ ఎంపీటీసీ గీతారాణి దొడ్డ బాలాజీ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వారు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## పార్లమెంట్ ఓటింగ్ సరళిని తెలుసుకున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం /సుల్తానాబా ద్ :** పార్లమెంట్ ఓటర్ సరళిని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సోమవారం సు ల్తానాబాద్ పట్టణంలోని ఓటింగ్ కేంద్రం వద్ద పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ, ఎమ్మెల్యే విజ్జన్న లు పార్టీ శ్రేణులను కలిసి ఓటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు, వారి వెంట ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నచ్చినోళ్ళకే నజరానా..

### జర్నలిస్టులపై కపట ప్రేమ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలోని కొంత మంది జర్నలిస్టులకు కపటప్రేమ చూపిస్తూనే మరికొంత మందికి నచ్చినోల్లకు నజరానాలు ఇచ్చినట్టు ఎల్లారెడ్డిపేట మండల జర్నలిస్టులు ఓ రెండు పార్టీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో ఇదే విషయంపై చర్చ దుమారం రేపింది.అధిష్టానం జర్నలిస్టులకు వేతనాలు ఉండవని ప్రేమతో ఇచ్చిన పార్టీ ఇచ్చిన డబ్బులు ఖర్చుపెట్టలేదని అందులో కొంతమంది తమ జేబులు నింపుకున్నారని మండల రిపోర్టర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.నచ్చినోళ్ళకే నజరానాలు ఇచ్చి మిగితా డబ్బులు దండుకున్నారని వినబడుతోంది.పార్టీ డబ్బులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులగా పనిచేసే వారిపై కపటప్రేమ చూపెట్టడం ఏంటని పలు విమర్శలకు తావిస్తున్నాయి,ఐదేళ్ళకొక సారి ఇలా చేస్తే పార్టీ తరపున నిలుచున్న అభ్యర్థికి పార్టీకి సహకారం తెలిపేది లేదని ఘంటపదంగా చెబుతున్నారు.కొంతమందికి అవసరానికి ఉపయోగించుకుని వార్తలు రాయించుకుని యాడ్స్‌కైనా ఇతరాత్ర జర్నలిస్టులకు వచ్చే రాయితీలు ఇవ్వకుండా నొక్కేయడమేంటని ప్రశ్నిస్తున్నారు.ఇంచార్జ్‌లుగా వ్యవహిరించిన వారు ఇలా చేయడంపై సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది.అధికార పార్టీ కూడా ఇలా వ్యవహరించిన తీరు చూస్తే భవిష్యత్‌లో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాకు అన్యాయం చేయరని గ్యారంటీ ఏమిటని ఎల్లారెడ్డిపేట వర్కింగ్ జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు.ఇంకా స్థానికంగా ఎన్నికలు,ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు ఉన్నాయని ఇలానే వ్యవహరిస్తే వారి ప్రవర్తనకు,నిజాలు మరింత నిగ్గుతేల్చి చూపుతామని చెప్పకనే చెప్పారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు







**ప్రజాపక్షం/హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతగా జరిగింది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఓటర్లు త్వరగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నిక కాబట్టి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

**ప్రజాపక్షం/గంగాధర :** పార్లమెంటు ఎన్నికలలో భాగంగా గంగాధర మండలం మధురానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సారి కేంద్రంలో ఉన్న అధికారాన్ని ప్రజలు మార్చబోతున్నారని అన్నారు. దేశంలో ఇండియా కూటమితో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే నమ్మకముందన్నారు. గంగాధర మండలం చెర్లపల్లి (ఆర్) గ్రామంలోని పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో గంగాధర జడ్పిటిసి పుల్కం అనురాధ నర్సయ్య దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ప్రజాపక్షం/గంగాధర :** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



**ప్రజాపక్షం/వీణవంక :** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా సోమవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని సొంత గ్రామం వీణవంకలోని ప్రభుత్వ పాఠశాలలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బార్య శాలినితో పాటు కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## జీవన్ రెడ్డి ఎంపిగా గెలుపు లాంఛనమే..

### మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మ ణ్



**ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి :** నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు లాంఛనమేనని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్, కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం జగిత్యాల పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పోలింగ్ సరళి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. ప్రజానాయకుడు జీవన్ రెడ్డి నిజామాబాద్ ఎంపిగా గెలవడం ఖాయమని జ్యోతి ధీమా వ్యక్తం చేశారు.

## నా పేరుతో ఉన్న ఓటును వేరేవరో వేశారు

### బాధితురాలు జిన్నా లక్ష్మి ఆవేదన



**ప్రజాపక్షం/ మెట్ పల్లి :** నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వెళ్లిన ఓ మహిళ, నిరుత్సాహానికి గురైంది మెట్‌పల్లి పట్టణంలో 16 వార్డుకు చెందిన జిన్నా లక్ష్మి అనే మహిళ బూత్ నెంబర్ 197 ఉర్దూ మీడివయం పాఠశాలలో ఓటు వేసేందుకు తను రాగా మీ ఓటును ఇదివరకే వేశారు అన్ని అక్కడ ఉన్న అధికారులు చెప్పారు, ఆమె నిరాశకు గురైంది సంబంధింత ఎలక్షన్ అధికారులను నా బదులు వారెవరో ఓటు వేశారని నిలదీయగా విషయం తెలుసుకున్న సెక్టర్ ఆఫీసర్ నరేష్, జిన్నా లక్ష్మి అనే మహిళకు ఓటు హక్కు కల్పిస్తామని సాయంత్రం వరకు సమయం కావాలని అధికారులు ఆమెను కోరారు, జిన్నా లక్ష్మి ఓటు హక్కును దుర్వినియోగం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పెగడపల్లిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో సోమవారం నిర్వహించిన పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పెగడపల్లి మండల కేంద్రంలోని 260 నెంబర్‌గల పోలింగ్ బూతులో సాంకేతిక సమస్య ఏర్పడడంతో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. వెంగళాయిపేట గ్రామంలో చివరి దశ పోలింగ్ సమయంలో 239 ఈవీఎం మొరాయించింది. పెగడపల్లి మండలంలో మొత్తం 35381 ఓటర్లుండగా 43 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. ఉదయం పూట పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 26129 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 73.85 శాతం పోలింగ్ నమోదయ్యింది.

## హామీల అమలు మర్చిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్తరు

### జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**ప్రజాపక్షం/మంథని:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పథకాల అమలును మర్చిందని, హామీల అమలును మరచిన కాంగ్రెస్‌కు ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని చూస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. సోమవారం మంథని పట్టణంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను ఆశచూపి వంద రోజుల్లో అమలు చేస్తామని ఓట్లు దండుకున్నారని, మళ్లీ అవే పథకాలను పార్లమెంట్ ఎన్నికల్లో చూపిస్తూ మభ్యపెడుతున్నారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి సీఎం కేసీఆర్ పరిపాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసిన ప్రజలు ఈనాడు ఐదు మాసాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను చూస్తున్నారని ఆయన అన్నారు. పథకాలు అమలు కావాలంటే ఓటుతోనే సాధ్యమని గ్రహించిన ప్రజలు ఆ దిశగానే అడుగులు వేస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అధికారంలోకి రాంగానే నియోజకవర్గంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని, ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూశారని, ఇక ముందు 70ఎంఎం సినిమా చూపిస్తానని మాట్లాడిన తీరును ప్రజలు గమనించారని ఆయన వివరించారు. కేంద్రంలో ప్రశ్నించే గొంతు ఉండాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అవకాశం ఇచ్చేందుకు ప్రజలు ఆలోచన చేస్తున్నారని ఆయన అభిప్రా యం వ్యక్తం చేశారు. అనంతరం ఆయా మండలాల్లో ప ర్యటించి పోలింగ్ సరళి గురించి అడిగి తెలుసుకున్నా రు. ఆయన వెంట స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఇల్లందకుంట మండలంలో ప్రశాంతంగా పోలింగ్





**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలంలోని పార్లమెంటు ఎన్నికల సంధర్భంగా మండలంలోని ఓటర్లు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు. ఈ సంధర్భంగా కరీంనగర్ జడ్పి చైర్మన్ కనుమల్ల విజయ తమ ఓటు హక్కును ఇల్లందకుంట మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ తమ ఓటు హక్కును సొంత గ్రామమైన బూజునూరులో దంపతులిద్దరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు ఓటర్లకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. వికలాంగులకు ప్రతి పోలింగ్ బూత్ వద్ద వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల భారీ బందోబస్తు నిర్వహించారు.

# వరికొయ్యలను కాల్చొద్దు

### మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్



**ప్రజాపక్షం /ముత్తారం :** గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని రైతులకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ సూచనలు చేస్తున్నారు.కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుందివరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యవసాయాధికారి పేర్కొంటున్నారు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి ప్రమాదము ఉందని ఏవో శ్రీకాంత్ తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మహిళ ఉద్యోగులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలో స్థానిక శ్రీజ్ఞాన సరస్వతి శిశు మందిర్ బాగులవాడలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగాసాగాయి ఓటర్లు తమ ఓటు వినియోగించుకున్నారు.తదనంతరం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు అని ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని ఓటు ప్రతి ఒక్కరు భాద్యతగా ముందుకు వచ్చి వినియోగించుకోవాలని కోరారు.అటు విధి నిర్వహణలో నిమగ్నంమై విధులు నిర్వతిస్తూ తమ ఓటు ను వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందిని పలు ఊరికి ఆదర్శంగా గా నిలుస్తున్నారు.అటు పోలీస్ డిపార్ట్మెంట్ కూడా పోలింగ్ ప్రశాంతం గా జరిగేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు డబ్బులు పంచుతున్న బిజెపి నేతపై కేసు నమోదు

**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి నేత రామిడి ఆదిరెడ్డి తండ్రి రాజిరెడ్డి అనే వ్యక్తి బిజెపి పార్టీకి వేయమని ఓటర్లకు డబ్బులు పంచుతుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం ఇంచార్జి వడ్లకొండ ఐలయ్య పట్టుకుని రూ.11 వేలు , నేరస్తుడి యుక్తంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.